విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 15 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

లక్షన్నర మంది అంచనాతో 'రా.. కదలిరా'

- ఇంకొల్లు సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం
- రా కదలిరాతో వైసీపీ ప్రభుత్వ పతనం
- జిల్లాలో అన్ని స్థానాల్లోనూ ఘనవిజయం సాధిస్తాం
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత ఇంకొల్లులో నిర్వహించనున్న రా కదలిరా సభ బాపట్ల జిల్లాలో నూతన అధ్యాయం సృష్టించనున్నదని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈనెల 17న బాపట్ల పార్లమెంట్ పరిధిలో రా కదలిరా బహిరంగ సభ ఇంకొల్లులో నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం క్యాంపు కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలనను సాగనంపేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రా కదలిరా సభతో శంఖారావం పూరిస్తున్నారని, వైసిపి దౌర్జన్యాలు అరాచకాలను ఎండ కట్టేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు అవిశ్రాంతంగా పోరాడుతున్నారన్నారు. వైసిపి దౌర్జన్యాలు ధమనకాండను ఎదుర్కొంటూ బాపట్ల జిల్లాలో తెలుగుదేశం పార్టీ మహాశక్తిగా ఆవిర్భవించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రజలకు జగన్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేసేందుకు రా కదలిరా పేరుతో అధినేత చంద్రబాబు తారకరామా విజయభేరి ప్రాంగణంలో ఈ నెల 17న సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి లక్షన్నరుకు పైగా ప్రజలు హాజరవు తారన్నారు. ప్రజా సంక్షేమం విస్మరించి, ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభతో వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలకాలన్నారు.

- బాపట్ల జిల్లా క్లీన్ స్వీప్

ప్రస్తుతం ఎమ్మెల్యే ఏలూరి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే బాపట్ల జిల్లా లో టిడిపి చాలా పటిష్టంగా ఉందని రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో టిడిపి ఘన విజయంతో క్లీన్ స్వీప్ సాధించడం ఖాయమని పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర లు అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా పార్టీ అభివృద్ధికి

మిగతా 2 లో ...

ఓట్లు తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఓటర్ల ఫొటోలు, డబుల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మృతుల పేర్లు తొలగించలేదని వస్తున్న ఆరోపణలపై సుమోటోగా ఫిర్యాదులు స్వీకరించి విచారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలు అత్యంత పారదర్శకతతో నిర్వహించడానికి యంత్రాంగం సన్నద్ధమవుతుందన్నారు. ఇప్పటికే 50మంది బిఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. జిల్లాలో గత ఏడాది జనవరి నుంచి ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులపై 2లక్షల 08,740 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 32,056 దరఖాస్తులను తిరస్కరించామని, 906 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మిగిలినవన్నీ పరిష్కరించామన్నారు. ప్రతిరోజు ఆన్‌లైన్ ద్వారా సుమారుగా 500 దరఖాస్తులు నమోదవు తున్నాయని, వాటిని ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అన్ని సూచనలు ఇచ్చామని తెలిపారు.ఎన్నికలు జరిగే ముందు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సవరణ చేసిన తుది జాబితా ప్రచురిస్తామన్నారు.అన్ని రాజకీయ పార్టీలకు వాటిని అందిస్తామన్నారు.పోలింగ్ కేంద్రాల చిరునామాల మార్పు అంశాన్ని నిబంధనల మేరకు ఎన్నికల కమిషన్

మిగతా 2 లో ...

కొత్త డీఎస్సీని ప్రకటించాలి

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మేరుగ నాగార్జున ఇంటిని ముట్టడించిన యువజన కాంగ్రెస్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రస్తుతం ప్రభుత్వం 6100 పోస్టులతో ప్రకటించిన డీఎస్సీ స్థానంలో30000 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్ గౌస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఒంగోలు నగరంలోని రాష్ట్ర సాంఘిక సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అయినటువంటి మేరుగా నాగార్జున ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బిఆర్ గౌస్ మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డి యువతపై మొసలి కన్నీరు కారుస్తూ తమ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలో 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేసే విధంగా మెగా డిఎస్సీ నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఆ విషయాలను తుంగలో తొక్కి ఈరోజు ఎన్నికల సమీపిస్తుండటంతో మరల మినీ డీఎస్సీ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి

మిగతా 2 లో ...

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

- గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు
- జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిపాలన అందుబాటులోకి తీసుకువచ్చారని తద్వారా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్లో కలెక్టర్ రంజిత్ భాష అధ్యక్షతన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి నుండి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుండి వినతి పత్రాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసేందుకు గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రత్యేక కౌంటర్లు ద్వారా వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులను సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం పోర్టల్ ద్వారా వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశిత గడువులోగా సమస్యను పరిష్కరించాలన్నారు.జెకెసి ద్వారా మండలంలో 428 దరఖాస్తులు రాగా వాటిలో 353 దరఖాస్తులు పరిష్కారమయ్యే అన్నారు. 46 దరఖాస్తులు పునరావృతం అవుతున్నాయని తక్షణమే పరిష్కరించాలన్నారు. మరో 30 దరఖాస్తులు పెండింగ్లో ఉండటం పై ప్రత్యేకంగా ఆరా తీసి సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. మండలంలోని ఎనిమిది పంచాయతీలలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఫిర్యాదులు అధికంగా వచ్చాయని తక్షణమే పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెండింగ్లో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేయించాలన్నారు. అనేక గ్రామాలలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుకుంటున్న ముక్తేశ్వరం చెన్నుపల్లి విద్యార్థులు స్కూల్‌కు రావటానికి ఇంటికి వెళ్ళడానికి బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆర్టీసీ అధికారులు పిలిచి విద్యార్థులకు ఎలాంటి

మిగతా 2 లో ...

జల్ జీవన్ మిషన్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : స్వచ్ఛమైన నీటిని ప్రతి ఇంటికి అందించే జల్జీవన్ వినియోగించుకోవాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని గుడిపాటి పల్లి సర్పంచ్ కటికల రిబ్కా అధ్యక్షతన జల్ జీవన్ మిషను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గుడిపాటిపల్లి గ్రామ పంచాయతీకి 36 లక్షలు రూపాయలు రావడం జరిగిందని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరును అందించేందుకు చేపట్టి దిగ్విజయంగా పూర్తయి ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందుతుందని ఆయన తెలిపారు. వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం మాట్లాడుతూ గుడిపాటిపల్లిలో ప్రజలందరికీ ప్రభుత్వం నుంచి అందే ప్రతి పథకాన్ని వారి ఇంటికి చేరేలా అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ డాక్టర్ షేక్ గౌస్ బాషా మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు ఎలుక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన గేమ్స్, చెన్న కిష్టయ్య పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం

(మొదటిపేజీ తరువాయి)

అసౌకర్యం లేకుండా బస్సులు తక్షణమే వెయ్యాలని అధికారులను ఆదేశించారు.పలువురు అధికారులు పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.అధికారులు పనితీరు మార్చుకొని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానేం హనుమిరెడ్డి పాల్గొని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ,చీరాల ఆర్డీవో జి సూర్యనారాయణరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

అనుమతుల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఒకే పోలింగ్ కేంద్రంలో 1,500ల మందికి మించి ఓటర్లు ఉంటే అలాంటి ప్రాంతాల్లో ఓటర్ల సౌలభ్యం కొరకు రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో కృష్ణకాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి,బీఎస్పీ నాయకులు జి.నాగరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ.బాలాజీరెడ్డి, సిపిఐ నాయకులు ఎన్.కోటేశ్వ రరావు, వైసిపి నాయకులు మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

లక్షన్నర మంది అంచనాతో 'రా.. కదలిరా'

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే ఏలూరి కృషి అభినందనీయమన్నారు. వైసిపి దౌర్జన్యాలకు బెదరకుండా అక్రమ కేసులకు భయపడకుండా దీటుగా ఎదుర్కొని జిల్లాను ఎమ్మెల్యే ఏలూరి అగ్రస్థానంలో నిలిపారని రానున్న టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఏలూరి కీలక స్థానం పొందుతారన్నారు. ఇంకొల్లు సభతో బాపట్ల జిల్లా దశ దిశ మారనున్నదని ప్రజలంతా రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు వెంట నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ,మాజీ ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బీఎన్ విజయ్ కుమార్, బాపట్ల ఇంచార్జ్ నరేంద్ర వర్మ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్, చీరాల ఇంచార్జ్ కుమారుడు ఎం.అమర్నాథ్, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టి, వేముల కొండ శ్రీనివాస్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దయా బాబు, గునుగుంట్ల కోటేశ్వరరావు, తాత జయ ప్రకాష్, పిల్లి మాణిక్యరావు, సజ్జ హేమలత, పాల్గొన్నారు.

శరవేగంగా ఫిల్టర్ బెడ్‌లకు మరమ్మతులు

విశాలాంధ్ర - కర్లపాలెం : వేసవి దృష్ట్యా తాగునీరు ఎద్దడి తలెత్తకుండా అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే కోన రఘుపతి తక్షణ ఆదేశాలతో తాగునీటి పథకాలు ఉన్న అన్ని పంచాయతీలలో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు మండల పరిషత్ నిధుల ద్వారా పనులు ప్రారంభించారు. కర్లపాలెం మండలంలో అన్ని ఫిల్టర్ బెడ్లలో తాగునీరు ఫిల్టర్ అయ్యేలా నాణ్యమైన ఇసుకను తోలించటానికి ప్రస్తుతం ఉన్న ఇసుకను తవ్వి బయట పోయిస్తున్నారు. అంతేకాకుండా తాగునీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీపీ వనజ ఆదేశాలతో కర్లపాలెం మండల పరిధిలో నాణ్యమైన ఇసుకను తోలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. కూలీలను పెట్టి యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా పనులను చేయిస్తున్నారు.

16న దేశవ్యాప్త బందును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దర్శి : ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఐ సిపిఎం నియోజకవర్గ కార్యదర్శులు ఎం రమేష్‌బాబు, టి రంగారావులు పిలుపు నిచ్చారు. బుధవారం ఈ బంధుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సిపిఐ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. రమేష్ బాబు, రంగారావులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు మేలు చేసింది తప్ప సామాన్య ప్రజానీకానికి ఒరిగింది ఏమీ లేదని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందని వారు దుయ్యబట్టారు. నిత్యవసర ధరలు నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వం కనీవిని ఎరుగని రీతిలో 30% నుండి 65 శాతానికి రేట్లు పెరిగాయని సామాన్యుడి నడ్డి విరుస్తూ పెను భారం మోపిందన్నారు. అందుకే 16వ తేదీ జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ కార్మికులు, కర్షకులు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వం అహంకారాన్ని దించాలని, ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులకు సంఘీభావంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సిఐటియు నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసింది జగన్ ప్రభుత్వమే

టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో నాడు తెలుగుదేశం హయాంలో ఎస్సి సోదరుల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వమే అని గిద్దలూరు టీడీపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి వైసీపీ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపి జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, ఎస్సి సోదరులకు వెన్నుపోటు పొడిచాడని, దళిత సోదరులకు ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి అయిన సబ్సిడీ ఋణం అయిన అందించారా అని ప్రశ్నించారు.. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో గిద్దలూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి, పక్కా గృహాలు, రేషన్ కార్డులు, సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్యను పరిష్కారం చేశానని గుర్తు చేశారు. తాను గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మీకు ఏ సమస్య వచ్చిన మీ ఇంటి బిడ్డగా పరిష్కారం చేస్తానని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపి జనసేనలకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, కాపు నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, నందిన శ్రీను, ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు, స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి రావు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, వినుకొండ చిన్న, కొమ్మునూరి ఓబయ్య, కమల శివ పాల్గొన్నారు.

కొత్త డీఎస్సీని ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

అనుచర వర్గానికి, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలకు రాజకీయ ఉద్యోగాలు కల్పించారు తప్ప యువతకు ఒక ఉద్యోగం కూడా కల్పించలేదని, రాష్ట్రంలో కనీసం స్వయం ఉపాధి కి సంబంధించి ఒక స్కీము కూడా ప్రవేశపెట్టకపోగా అమలులో ఉన్న స్కీములు రద్దు చేశారని కార్పొరేషన్లకు నిధులు ఇవ్వటం అటు ఉంచి కార్పొరేషన్లను ముక్కలు ముక్కలు చేసి వారి కార్యకర్తలకు రాజకీయ ఉద్యోగాలు కల్పనకు వాడుకున్నారని ఇకనైనా ముఖ్యమంత్రి ముసుగు తీసి తన నిజ స్వరూపం బయట పెట్టాలని, అబద్ధపు హామీలతో మోసపూరిత నోటిఫికేషన్లతో యువతను ఎంతో కాలం మోసం చేయలేరని, ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందని రాబోయే ఎన్నికలలో యువత ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.

ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి నివాసం ముందు బైఠాయించి దగా డిఎస్సి ని రద్దు చేయాలని మెగా డీఎస్సీ ప్రకటించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేయగా మంత్రి నాగార్జున ఇంటి నుండి బయటకు వచ్చి ప్రభుత్వం ఇప్పటిదాకా యువత సంక్షేమానికి పెద్ద పీట వేసిందని డీఎస్సీకి సంబంధించిన అంశం ముఖ్యమంత్రి స్థాయిలో ఉందని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, పొంతన లేని మాటలు మాట్లాడుతుండగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సంబంధిత అంశంపై మాట్లాడమని కోరగా సమాధానం చెప్పకుండా ఇంట్లోకి వెళ్ళి పోయారు, అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని కార్యకర్తలని అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి జిల్లా ఉపాధ్యక్షులు బండి కిషోర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల సాయి ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపాటి గిద్దయోను నగర అధ్యక్షుడు దందుప్రోలు ప్రసాదు యశ్వంత్ పాడు అధ్యక్షుడు గుత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో ఇరు వర్గాలకు సమన్యాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : మార్చి 9 న జరిగే జాతీయ లోక్ అదాలత్ గురించి గిద్దలూరులోని న్యాయవాదు లతో గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధనమ్మ సమీక్ష నిర్వహించారు. జాతీయం లోక్‌అదాలత్‌లో ఎక్కువగా సివిల్ కేసులు , రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ఇరు వర్గాలతో మాట్లాడి రాజీ చేయాల్సిందిగా కోరారు. లోక్ అదాలత్‌లో రాజీ పడిన కేసుల్లో ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగుతుయని వాళ్ళ సమ యం, నగదు ఆదా అవుతుందని తెలిపారు. అలాగే రెవెన్యూ,బ్యాంక్, బి.యస్ఎన్.ఎల్, మునిసిపల్‌కు సంబంధించిన కేసులు కూడా ప్రీలిటీగేషన్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యస్.కె.యాసిన్ భాష,సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కామిరెడ్డి వారి వివాహ వేడుకల్లో 'కల్లూరి'

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని దూబగుంట గ్రామానికి చెందిన కామిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి కుమార్తె స్వాతి వివాహ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ వేడుకలలో వైసీపీ సీనియర్ నాయకులు వివేక ఒమేగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి పాల్గొని వధువు స్వాతిని ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో వైసీపీ నాయకులు ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి , రెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఆదినారాయణ, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ గల పాపిరెడ్డిపల్లిలో కార్యకర్తలతో సమావేశమైన మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,దేవిరెడ్డి రాజా రామిరెడ్డి,మాలపాటి తిరుపతిరెడ్డి, పెంచికల రామకృష్ణ,మురహరి శ్రీనివాసులు,తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల పాటించాలి

- ఎస్సై నాగేశ్వరరావు

విశాలాంధ్ర- టంగుటూరు: ట్రాఫిక్ నియమాలు పాటించనివారిపై కఠినచర్యలు తీసుకుంటామని టంగుటూరు ఎస్ఐ. నాగేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక టంగుటూరు బొమ్మలసెంటర్‌వద్ద ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా టంగు టూరు పోలీసు సిబ్బంది వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిరు వ్యాపారస్తులకు పలు సూచనలు చేసారు. ద్విచక్రవాహనదారులు కచ్చితంగా తగిన పత్రాలు ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, నిబంధనలకు పాటించాలని పలు సూచనలు చేసారు. ముఖ్యంగా నిర్దేశించిన ప్రదేశాలలోనే ద్విచక్రవాహనాలను, ఆటోలను పార్కింగ్ చేయాలని ఆటోడ్రైవర్లకు హెచ్చరించారు, ట్రాఫిక్‌కు అంతరాయం కలింగించేలా రోడ్డుకు ఇరువైపులా తోపుడుబండ్లు నిలపరాదని చిరువ్యాపారస్తులకు సూచించారు.

ఈ-పంట నమోదు నేటితో గడువు ముగింపు

విశాలాంధ్ర-దొనకొండ: రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకునేందుకు నేటితో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలో ఈ ఏడాది సుమారు 1500 ఎకరాల్లో జొన్న, బొబ్బర్లు, మిర్చి, నువ్వులు సాగు చేయగా 98 శాతం పంట నమోదు పూర్తయినట్లు తెలిపారు. చందవరంలో పంటలను ఆయన పరిశీలించి, పీఎం కిసాన్ పథకంలో లబ్ధి పొందుతూ వేలి ముద్రలు వేయని వారిని పిలిపించి వేయించారు. ఆయన వెంట సహాయకులు సురేంద్ర, ఆంజనేయులు, విన్నీబాబు, రైతులున్నారు.

వైసీపీ అరాచక పాలనపై విసుగెత్తిన ప్రజలు

- బాబు ష్యూరిటీతో ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ
- టీడీపీతోనే సంక్షేమం అభివృద్ధి
- రానున్న ఎన్నికల్లో అరాచక పాలనకు బుద్ధి చెబుదాం
- సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు

విశాలాంధ్ర-పీసీపల్లి : వైసీపీ అరాచక పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు పిసిపల్లి మండలం ప్రజలు ఉగ్రన్న పాలన కోసం ఎదురుచూస్తున్నారని అందుకే టీడీపీలోకి వలసలు ముమ్మరమయ్యాయని రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడిన నేపథ్యంలో మండలంలోని ప్రతి టీడీపీ నాయకులు కార్యకర్తలు అబిమానులు రెట్టించిన ఉత్సాహంతో సూపర్ సిక్స్ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగాలన్నారు టిడిపి అధికారంలోకి వస్తే మీ అందరి భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని ప్రజలకు వివరించాలన్నారు ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆర్భాటంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించి పల్లెల అభివృద్ధికి దూరం చేశారు అన్నారు. గతంలో కార్పొరేషన్ల ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు రుణాలు అందించి అండగా నిలిస్తే ఆ రుణాలను సైతం నిలుపుగా చేశారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గొర్రెల పేరుతో అర్హత ఉన్న వారికి సైతం పథకాలను పథకాలను నిర్దాక్షిణంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా చంద్రన్నను ముఖ్య మంత్రిగా ఉగ్రన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే తమ బ్రతుకులు మారడంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశ బాగా వ్యక్తం చేస్తున్నారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరూ ప్రజా మద్దతును కోరి తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద అచ్చిరెడ్డి కాంప్లెక్స్‌లో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంతంలో ఇటువంటి శిక్షణా కేంద్రాల ఏర్పాటు వలన గృహిణులు, చదువు లేని వారు, మధ్యలో చదవు వదిలేసిన వారు తమ కాళ్ళపై నిలబడేందుకు ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ శిబిరం ఏర్పాటుకు సహకారం అందజేసిన మాగుంట ట్రస్ట్‌కు, నిర్వాహకులు గుడిమెట్ల కోటయ్యకు అభినందనలు తెలిపారు. శిక్షణ పొందేందుకు వచ్చిన మహిళలతో కాసేపు ముచ్చటించారు. అచ్చిరెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు కొండారెడ్డి, రాజ్యలక్ష్మీ, యాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థాపకులు గుడి మెట్ల కోటయ్య, మంగినపూడి సర్పంచ్ రాచగొర్ల బోడయ్య తదితరులున్నారు.

దామోదరం సంజీవయ్యకు భారతరత్న ఇవ్వాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత రాజకీయ సంజీవని దామోదరం సంజీవయ్యకు భారతరత్న ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారా అంజయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కడు పేదరికంలో జన్మించిన దామోదరం సంజీవయ్య కేంద్ర మంత్రి గానే కాకుండా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షు డిగా పనిచేయడం సంజీవయ్య మేధస్సుకు, ప్రతిభకు, నిజాయితీకి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేస్తున్న కాలంలో మహిళలకు వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత సంజీవదే అన్నారు . రాష్ట్రంలో అవినీతిపై ఏసీబీ ని ఏర్పాటు చేసిన సంజీవ ఇదేనన్నారు. సంజీవయ్య రాజకీ య జీవిత చరిత్ర ఈనాటి రాజకీయ నాయకులకు స్ఫూర్తి దాయకమన్నారు. సంజీవయ్య జీవితాన్ని రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్యకు భార తరత్న ప్రకటించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు ముత్తన్న పోతురాజు దారా బాల దేవరపల్లి గోపి కసుకుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 625 / 2021
IN
ARBITRATION CASE NO : 122 / 2019

M/s. Shriram City Union Finance Ltd., Chirala
Rep.by its G.P.A. Holder P. Sreenu Basha,
S/o. Khasim Khan, aged about 47 years ...D.Hr./Claimant

Vs

Chappidi Ramakrishna & 2 Others ...J.Drs./Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు తేది.27-02-2024 న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. 27-02-2024 న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు : Item No.1 : Prakasam District-Chirala Sub District, Vetapalam Mandalam, Challareddi palem Panchayat. Naiyunipalle Village, Sy.No.341/2A, Ac 1.09 cents of dry land **East :** Land of B. Mohan Rao, **West :** Land of P. Seshaiah, **North :** Land of Raju, **South :** Donka. **with in the above boundaries an extent of Ac.1.09 cents of land.**

DHR VALUE : Rs.7,00,000/-
AMINA VALUE : Rs. 25,00,000/-
వాయిదా తేదీ : 27-02-2024

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

కాంగ్రెస్‌లో చేరిన 15 కుటుంబాలు

విశాలాంధ్ర-పామూరు : మండలానికి చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కనిగిరిలో జరిగిన కార్యక్రమంలో పిసిసి సభ్యులు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులు షేక్ హల్లోజి మస్తాన్ సమక్షంలో శ్యామల మౌలాలి, షేక్ హజరత్, సయ్యద్ పాచ్చ హుస్సేన్, షేక్ సుభాని, షేక్ రెహమాన్, పటాన్ ఇస్మాయిల్, షేక్ మజీద్, దాసరి హరికృష్ణ, షేక్ సుభాని, అనిత, వెగ్గలం తేజ, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణలను పార్టీ కండవాలతో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కార్యకర్తలందరినీ కోరడం జరిగిందని వెంకటేశ్వర్‌రెడ్డి తెలియజేశారు.

రాజుపాలెం వాసికి మూడవ బహుమతి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన సయ్యద్ భాషాకు చెందిన ప్రదర్శన కోడి మూడవ బహుమతి సాధించింది. కేరళలో జరిగిన కోళ్ల అందాల ప్రదర్శనలో సయ్యద్ భాషా కోడి పోటీలలో మూడవ బహుమతి సాధించింది. కేరళలో జరిగిన ఈ పోటీలలో దేశవ్యాప్తంగా పలువురు తమ కోళ్లతో పోటీలలో పాల్గొన్నారు. మూడవ బహుమతి సాధించిన సయ్యద్ భాషాకు నిర్వాహకులు షీల్డ్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. గతంలో కూడా సయ్యద్ భాషకు చెందిన కోళ్ల నేషనల్ స్థాయిలో జరిగిన అందాల ప్రదర్శన పోటీలలో బహుమతులు సాధించాయి.

విగ్రహ ప్రతిష్టలో 'కామూరి'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బోసుపల్లె గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వైసీపీ నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో నిర్వహించినటువంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కామూరి రమణారెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

ఆర్మీ జవాన్‌కి నివాళులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ఏర్రపల్లి గ్రామానికి చెందిన జవాన్ వీర బ్రహ్మానంద రెడ్డి గత నెలలో అదృశ్యమై మృతి చెంది ఉండగా బుధవారం మృత దేహాన్ని ఆర్మీ వారు స్వగ్రామమైన ఎర్రపల్లికి చేర్చారు. సమాచారం అందుకున్న వైసిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఎర్రపల్లికి వెళ్లి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఈ నెల 16వ తేదిన జరుగు గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చెయ్యాలని ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టడానికి ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె జరుగుతుందనివాటిని జయప్రదం చేయాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులకు మద్దతు ధరలను ప్రకటించలేదన్నారు. నాలుగు లేబర్ కోడల పేరుతో కార్మిక వర్గాన్ని వీధిన పడేసారన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం రోజువారీగా 600 రూపాయలు ఇస్తూ, 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు మోజెస్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు నాంచార్, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు బాలకోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రసూల్,బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

బీమా నగదు చెక్కు అందజేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బుధవారం ఉల్లగల్లుకు చెందిన పమిడిమర్రి ప్రసన్నాంజనేయులు కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం ద్వారా రెండు లక్షల చెక్కును అందజేశారు. వివరాలలోకి వెళితే మండలంలోని ఉల్లగల్లు గ్రామానికి చెందిన పమిడిమర్రి ప్రసన్న ఆంజనేయులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో 436 ఇన్సూరెన్స్ చేసి ఖాతాదారుడుగా చేరాడు. నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య సూర్య కుమారికి రెండు లక్షల బీమా నగదు చెక్కును బ్యాంకు మేనేజర్ సర్వేశ్ మోహన్ త్రివేది అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఓ శాంతి ప్రియ, ఫీల్డ్ ఆఫీసర్ ఎం రంగనాయక్ పాల్గొన్నారు.

రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు సబ్ డివిజన్‌కి సంబంధించిన నాలుగు మండలాలు గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మరియు బేస్తవారిపేట రైతులకు మరియు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు డి.బాలాజీ నాయక్ పర్యవేక్షణలో గిద్దలూరు వ్యవసాయ కార్యాల యంలో బుధవారం నిర్వహించ బడినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు వారు పండించే పంటలలో వచ్చే సమస్యల గురించి వివరించి శాస్త్రవేత్తల సలహాలు పాటించి సుస్థిర వ్యవసాయం చేయుటకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అలాగే భూసార పరీక్షలు చేయించుకొనుటకు సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర సస్య రక్షణ యాజమాన్య పద్ధతుల ద్వారా నాణ్యమైన ఉత్పత్తి దిగుబడి తీసుకోవడమే కాక పంట సాగు ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు శాస్త్రవేత్త జి.ప్రసాద్ బాబు రైతులు అడిగిన సమస్యల గురించి వాటిని అధికమించే పద్ధతుల గురించి వివరించారు. కంది పంటలో వచ్చే గూడ పురుగు, ఎండు తెగులు, శనగ పంటలో ఎండు తెగులు, శనగ పచ్చ పురుగు, పత్తి పంటలో వచ్చే గులాబీ రంగు పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులు, మిరపలో నల్ల తామర, వైరస్ తెగులు నివారణ చర్యలు మినుములో వచ్చే పురుగులు తెగుళ్ళు వాటి నివారణ చర్యలు శనగలో యాజమాన్య పద్ధతులు కలుపు నివారణ వంటి విషయాలు గురించి తెలిపారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా గదర్ 2

విశాలాంధ్ర - ఒంగోలు : బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా తెలుగులో ప్రసారం చేయనుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమోషనల్‌ఎంటర్టైనర్ గదర్ 2, ఈ నెల 18 వ తేది సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో వినియోగ దారులకు అందుబాటులో ఉంటుందన్నారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ గదర్, ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందన్నారు. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతి వృత్తంగా తెరకెక్కిందని వివరించారు. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ)ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్‌ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది ఈ సినిమా కథన్నారు. థియేట్రికల్ రిలీజ్కస్ తర్వాత 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు.

తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాం తంలో వీక్షకులందరూ మిస్సవకుండా వీక్షించాలన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు

విశాలాంధ్ర-పామూరు : తమ డిమాండ్స్ సాధన కోసం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్స్ త్వరగా పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రత చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈసి మెంబర్ మరియు సీనియర్ సహాయకులు కేటీవి నరసింహారావు, ఎం స్రవంతి జూనియర్ సహాయకులు, ఏవిఎల్ సుచరిత టైపిస్ట్, పంచాయతీ కార్యదర్శి కే కృష్ణమూర్తి, డిటి పృథ్విరాజ్, సీనియర్ సహాయకులు పురుషోత్తంరెడ్డి, జూనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మనోహర్, వీఆర్వోలు సరస్వతి, రఫీ అహ్మద్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలకు మధ్యాహ్న భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనము కురిసేడు లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం భోజన సదుపాయం కల్పించడం జరిగింది. లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ హాజరై సహాయ సహకారాలు అందించారు స్థానిక పోలేపల్లి వెంకట సుప్రియ శ్రావణి అనిల్ వంశీ వీరి వివాహం జరిగిన సందర్భంగా సుమారు 250 మంది గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు జరుగు పరీక్షల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారు మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు పడుతున్నట్లు లైన్స్ క్లబ్ వారు గుర్తించి ప్రతి నెల దాతల సహాయముతో వారికి మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణ రావు మాజీ అధ్యక్షులు జేబీ రామారావు సూర నాశరయ్య గుప్తా జే అన్నపూర్ణ శాంతి జె హిమజ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మరపగుంట్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుంట వెంగయ్య కుమార్తె వివాహ వేడుకలకు బుధవారం తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి కనిగిరి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాయర్ ఎర్రజాల బాల నారాయణ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట ఆరోను, బద్దెపూడి ఏబు కుమ్మరి కుంట సాల్మన్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహా సంకల్ప సభకు తరలిన అద్దంకి వాసులు

విశాలాంధ్ర-అద్దంకి : ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ జీఎస్ఆర్‌కెఆర్ విజయ్‌కుమార్ బుధవారం గుంటూరులో తలపెట్టిన అధిక జన మహా సంకల్ప సభకు అద్దంకి పట్టణం నుంచి ఏ.పి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీస్ ఐక్య వేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు ఆధ్వర్యంలో 20 వాహనాలలో భారీగా తరలివెళ్ళారు.స్థానిక బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాలు వేసి విశ్రాంత ఆర్జెడి దేవపాలన,విశ్రాంత తెలుగు పండిట్ జ్యోతి చంద్రమౌళిలు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు అంకం నాగరాజు,కొమ్మాలపాటి బుజ్జి,బత్తుల చందు,తిరుపాలు,జగన్నాథం యోహాను తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ల సందర్శన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీరాల రూరల్ ఈపురుపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల ను రూరల్ ఎస్సై ఎం.వి శివకుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఉన్న తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, తదితర గ్రామాలలోని పోలింగ్ స్టేషన్ లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.

బియ్యం బస్తాల వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుడు తులాబందు వెంకట సురేష్ సహకారంతో మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆదరణకు నోచుకోని అనాథ వృద్ధులకు సహాయం చేయడానికి రామస్తంభం నకు ఒక బియ్యం బస్తా, చైతన్య మనో వికాస పునరావాస కేంద్రంనకు ఒక బియ్యం బస్తా అందించారు. పోలుదాసు రామకృష్ణ, అమరా వీరాంజనేయులు, గుర్రం బదిరినాథ్, దేగల తిరుపతిరావు, గొడవర్తి సుధాకరరావు, చింతా రమేష్, వంగర పూర్ణచంద్రరావు, వెంకట శ్రీనివాస్, సుభాషిణి, చలపతి, జివై ప్రసాద్, షేక్ దరియా సాహెబ్, వెంకటస్వామి, రవిచంద్ర, స్వామి, బాబాజీ, వాకింగ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'రా కదలి రా' బహిరంగ సభకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్లమెంటు నియోజకవర్గాల వారీగా రా... కదలి రా... బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ శనివారం బాపట్ల పార్లమెంటు నియోజక వర్గంలోని ఇంకొల్లు గ్రామ పరిధిలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ ప్రదేశానికి తారకరామా విజయభేరి ప్రాంగణం అని పేరు ఖరారు చేసి బహిరంగ సభ ఏర్పాట్లకై నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటుగా చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మద్దులూరి మాలకొండయ్య తనయుడు, యువనాయకులు ఎం గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఉగ్ర నరసింహారెడ్డి, వేగేశన నరేంద్ర వర్మ, బివిన్ విజయ్ కుమార్, పిల్లి మాణిక్యరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. చీరాల తెదేపా కార్యాలయంలో చంద్ర బాబు బహిరంగ సభను విజయవంతం చేయడానికి 15వ తేదీ గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు.

పారదర్శక పాలన జేసీఐతోనే సాధ్యం

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర సంపద దోపిడీదారుల చేతుల్లో పడకుండా జీరో కరప్షన్ అనే నినాదంతో అవినీతి లేని పారదర్శక పాలన అందించటమే జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ లక్ష్యమని జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జెసిఐ పార్టీ కార్యాలయంలో జె సి ఐ పార్టీకి కేంద్ర ఎన్నికల కమిషన్ గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయింపు చేయడం గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడిందని,1500 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉన్న పర్యాటక రంగ అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు మారి పెట్టుబడులు రావాలంటే జెసిఐ పార్టీ అధికారంలోకి రావాలని,జెసిఐ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయించిందని అన్నారు. అవినీతి నాయకులు పోయి నిస్వార్థ నాయకులు రావాలని ,రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో గ్యాస్ సిలిండర్ గుర్తు పై ఓటు వేసి కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలని, అన్నారు. చిత్తశుద్ధితో రాష్ట్రాభివృద్ధికి పనిచేసే నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని కోరారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయులు కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఉపాధ్యాయులు యద్దనపూడి ఉన్నత పాఠశాలలో నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలు జిపిఎఫ్, డిఏ, ఏరియర్స్ పిఆర్‌సి ఏరియర్స్‌ను విడుదల, సిపిఎస్ రద్దు, 12వ పిఆర్‌సి, ఐఆర్ విడుదల, జిడబ్ల్యుఎస్ ఉద్యోగాల పై ఒత్తిడి తగ్గించుట కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టి నల్ల రంగు బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. 15, 16తేదీలలో భోజన విరామ సమయంలో నిరసన తెలపటం, 17న తాలూకా కేంద్రంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమం 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ర్యాలీ, ధర్నా కార్యక్రమం 27న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు కార్యాచరణ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యోగులు, పెన్షనర్లు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఖాతాదారుల సౌకర్యం కోసం బ్యాంకు నవీకరణ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఆధునికరించి మేడ మీద నుండి కౌంటర్‌ను డిపాజిటర్స్, ఖాతాదారుల సౌలభ్యం కొరకు క్రిందికి మార్చి లాకర్ సౌకర్యం కల్పించినట్లు చైర్మన్ గర్నెపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. నవీకరించిన బ్యాంకును ఎమ్మెల్యే కోన రఘుపతి బుధవారం ప్రారంభించారు. బ్యాంకులో స్ట్రాంగ్ రూమ్, లాకర్స్ సదుపాయంను కలిగించి నేటి వాణిజ్య బ్యాంకులతో సమానంగా బ్యాంకు అభివృద్ధి చేశామని ఖాతదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ చరిత్ర కలిగిన బ్యాంకు బాపట్ల అర్బన్ బ్యాంకు అని ప్రజలకు చేసిన సేవలను కొనియాడినారు. సహకార శాఖ అధికారి రవి, బ్యాంకు డైరెక్టర్స్ బొమ్మిశెట్టి హరనాథ మురళి, బి.సంగమేశ్వర శాస్త్రి, ఇనుపగొళ్ళ రంగారావు, పులిపాక రఘురామ్, ఉమామహేశ్వరరావు, ఆనంద్, బ్యాంకు సెక్రటరీ ఇంచార్జి ఎ. గోపాల్, బ్రాహ్మణ సమాఖ్య ప్రెసిడెంట్ హరి ప్రకాష్ పాల్గొన్నారు.

'రా కదలి రా'కు భూమి పూజ

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు నియోజకవర్గంలో ఈనెల 17న ఇంకొల్లులో రా...కదలిరా కార్యక్రమంనకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా బుధవారం తారకరామా విజయభేరి ప్రాంగణంనకు మాజీ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భూమి పూజ మహోత్సవంలో పాల్గొని భూమిపూజ చేశారు. సభను విజయవంతం చేయాలని ఏలూరి కోరారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన న్యాయమైన పెండింగ్ సమస్యల సాధన కొరకు పర్చూరు తాలుకా యూనిట్ పరిధిలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని సంఘం ప్రతినిధులు తెలిపారు. వినతిపత్రంను తహశీల్దార్‌కు అందించారు. కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సంఘం ప్రతినిధులు బత్తుల ప్రేమ్‌కుమార్, సుబ్బారావు, గోవిందరెడ్డి, తదితరులు ఉన్నారు.

పానెంకు మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సంఘీభావం

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డికి పట్టణ మొబైల్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు తమ మద్దతు తెలిపారు.బుధవారం సింగరకొండ రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో యూనియన్ సభ్యులు హనిమిరెడ్డిని కలసి వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేస్తామని హనిమిరెడ్డికి తమ సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జాన్‌భాషా,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శకుంతలకు హనిమిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి : ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందు తున్న కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన రావినూతల రామకృష్ణ సతీమణి శకుంతలను బుధవారం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు ఉన్నారు.

ప్రేమికుల దినోత్సవం వికృతం కాకూడదు

విశాలాంధ్ర - చీరాల : ప్రేమికుల దినోత్సవం వికృతం కాకూడదని జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఊరూరా జన విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా బుధవారం కావూరి వారిపాలెంలో ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మాన వుడే మహనీయుడు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రేమ ఒక మధురానుభూతి పెళ్లి ఒక సామాజిక బంధమన్నారు. ప్రేమలు పెళ్లిళ్లు అనేది విశ్వవ్యాప్తంగా ప్రపంచంలో అన్ని దేశాల్లో అన్ని కాలాల్లో తరతరాలుగా జరుగుతూనే ఉన్నా యన్నారు. ప్రేమ, స్నేహం ఆకర్షణల మధ్య తేడాలను యువత తెలుసుకొని నేటి యువత తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, టీనేజ్ సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం నేటి యువతపై అధికంగా ఉందన్నారు. ఆధునిక యువతి, యువకులకులో వాలెంటెన్స్ డే ఒక ఫ్యాషన్ గా మారిపోయిందని, కార్పొరేట్ వ్యాపారస్తులకు ఒక వ్యాపార సరుకుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె సుభాని, కావూరి చంద్రారెడ్డి, నక్క వీరయ్య, షేక్ యాసిన్ కర్ర రాజు, బ్రహ్మారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి : గాదె

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని వైయస్సార్సీపి నియోజకవర్గ సీనియర్ నాయకు లు గాదె మధుసూదన్ రెడ్డి యువతకు సూచించారు. పిట్లవానిపాలెం మండలం చందోలు గ్రామంలో శివ గోపిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ, టీ స్టాల్ ను గాదె మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపారాన్ని ప్రారంభించారు. షాపు యజమాని శివగోపిరెడ్డి మాట్లాడుతూ తమ అభిమాన నాయకునితో వ్యాపార ప్రారంభోత్సవం జరిగితే నిత్యం వ్యాపారం అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రారంభించుకున్నట్లు తెలిపారు. గాదె మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందిస్తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో గాదె అభిమానులు, గాదె యువసేన పాల్గొన్నారు.

శివయ్య కుటుంబానికి గరికపాటి పరామర్శ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండలంలోని ముండ్లమూరులోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న యాకసిరి శివయ్య కుటుంబాన్ని దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ బుధవారం పరామర్శించారు. యాకసిరి శివయ్య(65) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో ఆయన కుమారులను అంకమ్మరావు, వీరాంజనేయులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఈదర గ్రామంలో తిరుమల శెట్టి నాగేశ్వరరావు(34) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులైన తిరుమల శెట్టి పెద రమణయ్య, కోటి రత్నలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గరికపాటి గోపి, గరికపాటి పవన్, బేతపూడి రామారావు, వీరపనేని శ్రీనివాసరావు, మాలంపాటి కోటయ్య , మేదరమెట్ల అచ్చారావు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లు వేయని వైసీపీ ప్రభుత్వం

- ఓటుతో స్వస్తి పలికేందుకు సంసిద్ధం కావాలి
- టీడీపీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ అధికారం చేపట్టి ఐదేళ్లు కావస్తున్న ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయని దుర్భర పాలన చూడాల్సిన పరిస్థితి నెలకొందని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం పట్టణంలోని 13వ వార్డు యాదవపాలెంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళా మణులకు వివరించారు. అనంతరం వేగేశన తన గురించి వివరించే పుస్తకం చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నపుడు ప్రతి వార్డులో సిమెంట్ రోడ్లు వేశామని గుర్తు చేశారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు ఒక్కటి వేసి గొప్పలు చెప్పుకుంటున్నారని వార్డుల్లో రోడ్ల పరిస్థితి ఎమ్మెల్యేకు పట్టదా అని ప్రశ్నించారు. పట్టణంలో ఒకే ఒక పెట్రోల్ బంక్ మాత్రమే ఉందని పాత బస్టాండ్‌లో ఉన్న పెట్రోల్ బంక్ తీసేసి అనుమతులు ఇవ్వకుండ కోన రఘుపతి పెట్రోల్ బంక్‌లోనే పెట్రోల్ పోసుకోవాలనే ఉద్దేశంతో నేటి వరకు అనుమతులు మంజూరు చేయలేదని విమర్శించారు. ఒక వైపు ఇసుక దోపిడీ చేస్తూ మరోవైపు గంజాయి ప్రతి చోట దొరికే పరిస్థితి బాపట్లలో ఏర్పడటం బాధకరం అన్నారు. గంజాయి మత్తులో యువకులు దాడులు, హత్యల కు పాల్పడి భయంకరమైన వాతావరణం సృష్టిస్తు న్నారన్నారు. గంజాయి బాపట్లలో అమ్మటానికి ఎమ్మెల్యే కోన రఘుపతే ముమ్మాటికి కారణం అని వేగేశన విమర్శలు గుప్పించారు. ఒక్క ప్రక్కన జగనన్న కాలనీలో జరిగిన అవినీతి అధిక మొత్తం లో ఉందని పూర్తి బాధ్యత కోన రఘుపతే అన్నారు. ప్రతి వ్యవస్థను అవినీతిమయంచేసి అవినీతి ఎమ్మెల్యేగా కోన ముద్ర వేసుకున్నారని ప్రజలు అంతా గమనిస్తున్నారని తగిన బుద్ది చెప్పేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని బాపట్లలో భారీ మెజారిటీ తో గెలవటం ఖాయమని ప్రజా మద్దతు అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రయ్యకు సన్మానం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎస్టీయు యూనియన్ జిల్లా అధ్యక్షునిగా రెండవ సారి ఎంపికైన ఎర్రయ్యను త్రిపురాంతకం ఎస్టీయు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఎస్టీయు మండల అధ్యక్షుడు జాన్ శామ్యూల్ అధ్యక్షతన సీపీఐ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్టీయు నాయకులు, ఉపాధ్యా యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్టీయు నాయకులు జాన్ శామ్యూల్, హనుమంత్‌రావు, సుబ్రమ ణ్యం, శ్యామ్, సీపీఐ మండల కార్యదర్శి బాణా ల రామయ్య అయన సేవలను కొనియాడారు. అంకిత భావంతో పనిచేసే నాయకులు అన్నారు. యూనియన్‌తో సంబంధం లేకుండా ఎవరికి సమస్య వస్తె త్వరగా పరిష్కారం చేసిన వ్యక్తి ఎర్రయ్య అని కొనియాడారు. ఈ సంద ర్భంగా సన్మాన గ్రహీత యర్రయ్య మాట్లా డుతూ సంఘం అంటే సమిష్టి కృషి అన్నారు. సంఘం ఎప్పుడైతే సమిష్టిగా వుంటుంది సమ స్యలు వాటంతట అయే పరిష్కారం అవుతా యని అన్నారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడతానని హామీ ఇచ్చారు. ఇంతటి చక్కటి బాధ్యత తనకు అప్పగించిన రాష్ట్ర ఎస్టీయు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, పేతురు, శ్రీను, రాజు, జయాకర్, నసరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి చేరిన 15 కుటుంబాలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణం పరిధిలోని దేవాంగ నగర్, టకారుపాలెం కు చెందిన 15 కుటుంబాలు టీడీపీ వీడి వైసీపీలో చేరాయి . వైసీపీ పార్టీ కార్యాలయంలో బుధ వారం ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీని ప్రతి పేదవాడి కోసం నిరంతరం తపించే ఏకైక సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.కె కాసిం, షాజహాన్, హుస్సేన్ పీరా, నానో బుడ్డ, మస్తాన్, హజరత్ వలి ,భాషు, ఇబ్రహీం, ఇస్మా యిల్, షబ్బీర్, రసూల్ ,నాగూ ర్ చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి , ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైసీపీ సీనియర్ నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ప్రకాశం కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ వైసిపి నా యకులు మూలే గోపాల్ రెడ్డి సర్పంచులు బ్రహ్మానంద రెడ్డి బుల్లబ్బాయి పిల్లి లక్ష్మీనారా యణ రెడ్డి. సిద్దారెడ్డి శ్రీహరి రెడ్డి. దాదిరెడ్డి మాలకొండ రెడ్డి. బీసీ నాయకులు చెంచులు. పందు విలియం పెన్నా ఏడుకొండలు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల ఇన్చార్జ్ ఎంపీడీవో డివి రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు మండల అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని కిందిస్థాయి అధికారులను సమావేశానికి పంపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలియజేశారు.

ఏపీఐఐసీ చైర్మన్ వెంకటరెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఏపీ ఐఐసి చైర్మన్గా ఎంపికైన మాజీ ఎమ్మెల్యే మరియు వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని మార్కాపురంలో ఆయన స్వగృహం నందు బుధవారం వాగుమడుగు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచికల చిన్న కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఇంకా ఉన్నత పదవులు ను అధిరోహించాలని కోటేశ్వరరావు కోరారు.

చెరుకుపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిపోయి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. బుధవారం చెరుకుపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో విస్తృతంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధులలో ఉన్న ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే ఆరోగ్యారెంటీలను వివరిస్తూ పార్టీకి అండగా ఉండాల్సిందిగా కోరారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహించనున్నట్లు నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పుష దపు కుమారస్వామి అన్నారు. గ్రామాలలో ఓటర్లు పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలుకుతున్నారని నియోజకవర్గంలో పార్టీ గెలుపు నల్లేరు మీద నడకనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం ఆర్కెమూర్తి ,మండవ తాతాజీ, నాగుల పున్నారావు, ఏనుగుల కోటేశ్వరరావు, నాగుల నరేంద్ర, దివి శ్రీనివాసరావు, సొంటి కోటయ్య ,లఖిం శెట్టి వెంకటనారాయణ, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి : రామయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే గ్రామాల అభివృద్ధి భవిష్యత్తుకు సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఆదేశాల మేరకు బుధ వారం మండలంలోని మారెళ్ళలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు మండల స్థాయి నాయకులు పంచాయతీ ఇంచార్జీలు ఐ టీడీపీ కోఆర్డినేటర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం బోట్లపాలెం గ్రామానికి చెందిన గొల్లపాటి ప్రసాద్‌కి సిఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయలు, గల్లేపోగు బక్క రామయ్యకు 50 వేల రూపాయలు రిలీఫ్ ఫండ్ చెక్కులను దర్శి నియోజకవర్గం ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు.

దద్దాల పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 19వ తేదీ కనిగిరిలో నిర్వహించనున్న డాక్టర్ దద్దాల నారాయణ పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటల తిరుపతిరెడ్డి అన్నారు. మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, నాగూర్, దేవ సా యం, జార్జ్ మెమోరియల్ చారిట బుల్ ట్రస్ట్ అధ్య క్షుడు దేవ సహాయం, సచివాలయ కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, పాణ్యం మురళి పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికీ సంజీవయ్య కృషి

-గుదే రాజారావు

కోటేశ్వరరావు,కో కన్వీనర్ భగవాన్ దాస్, వి సి కె పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షు లు,రేకులగడ్డ చంద్రశేఖర రావు, న్యాయవాది తమలపాకుల భాస్కరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బాపట్ల : సమాజకంలో కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్య అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు అన్నారు. పట్టణంలోని మహాత్ముల చౌక్ దగ్గర బుధవారం సంజీవయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు పొందుగుల ప్రసాద్ రావు, దళిత బహుజన రీసోర్స్ సెంటర్ కన్వీనర్ దార్ల

వైసీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : పేదల గుండెనిండా ప్రేమ కలిగిన పార్టీ వైసీపీ పార్టీ అని వైసీపీ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. బుధవారం దర్శి వైసీపీ ప్రాంతీయ కార్యాలయాన్ని జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరియు మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి మరియు జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. చెవిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు మేలుచేసే పార్టీ అని పేదల గుండెలునిండా జగన్ మోహన్ రెడ్డి పై ప్రజలు అభిమానంగా ఉన్నారని అన్నారు. సంపూర్ణ విజయం సాధించటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని చెప్పారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కష్టపడాలని అయన కోరారు. బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ నాయకుల, ప్రజల అభ్యర్ధన మేరకు జగన్మోహన్ రెడ్డి దర్శి అభ్యర్ధిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నియమించారని నియోజకవర్గంలో చిన్న చిన్న సమస్యలు వున్న ఎన్నికల సమయం కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో అందరూ కలసి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కచ్చితంగా మరలా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం తధ్యమని బాలినేని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ కచ్చితంగా కైవసం చేసుకొంటామని బాలినేని అన్నారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో సంఘటితంగా ప్రత్యర్థులను గమనించలని అన్నారు. ఈ కార్యక్రమం పలువురు వైసీపీ నాయాలకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్వామ అమరవీరుల త్యాగాలు మరువలేం

- మాజీ సైనిక సంక్షేమం అధ్యక్షులు తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పుల్వామ లో అసువులు బాసిన అమర వీరుల త్యాగాలను మరువలేమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. పుల్వామా దాడిలో అసువులు బాసిన అమరవీరులకుగాను సంఘ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, కృష్ణా రావు, షేక్ కరీముల్లా, డి వెంకటేశ్వర్లు, కే ఆంజనేయులు, ఎస్విబి శ్రీనివాసరావు, రుఖ్మధర రావు, పసుపులేటి ప్రసాద్, ఈపూరి చంద్ర మోహన్, పోతురాజు రెడ్డి పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల : మహిళల రక్షణ చట్టాలు, హక్కుల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే అంశంపై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్థానిక బాపట్ల ఎన్జీవో హోంలో జిల్లాస్థాయి శిక్షణ శిబిరం బుధవారం జరిగింది. డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఉసురుపాటి సుబ్బారావు మాట్లాడుతూ బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, మెప్మా రిసోర్స్ పర్సన్ సరోజిని రోజ్ సంస్థ ప్రతినిధి పొందుగుల ప్రసాదరావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుదే రాజారావు, కొచ్చర్ల వినయ్ కుమార్ డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్‌దాస్ పి వీరయ్యలు పాల్గొన్నారు.

కనుల పండుగగా రా కదలిరా

- పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అతిరథ మహారథులు
- రాష్ట్ర స్థితిగతులను మార్చనున్న పర్చూరు నియోజకవర్గం
- భూమి పూజ చేసిన పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

మాజీమంత్రి కొలు రవీంద్ర

విశాలాంధ్ర - బాపట్ల : పర్చూరు నియోజకవర్గ ఇంకొల్లులో రా కదలిరా బహిరంగ సభ వేదిక వద్ద భూమి పూజ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభ బాపట్ల జిల్లా పర్చూరు నియోజికవర్గం, ఇంకొల్లులో ఈనెల 17న జరగనుంది. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాజీ మంత్రి కొల్లు రవీంద్రలు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం చేశారు. సభ విజయవంతం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రాంగణాన్ని తారకరామా విజయభేరి సభాస్థలిగా నామకరణం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కనిగిరి మాజీ శాసనసభ్యులు, ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు, బి ఎన్ విజయకుమార్, బాపట్ల తెలుగుదేశం ఇన్చార్జి, వేగేసిన నరేంద్ర వర్మ, ఎంఎం అమర్నాథ్,పిల్లి మాణిక్యాలరావు, సజ్జ హేమలత, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, రంగయ్య, శంషుద్దీన్, శ్రీహరి, తాటి నాగేశ్వరరావు, ఆసోది సుబ్బారెడ్డి, కాసిం,ఆజాద్, సాంబయ్య సురేష్, వెంకట్రావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి

- డిఆర్‌యుసీసి సభ్యులు ఆర్ కెజె నర్సింహం

విశాలాంధ్ర-మార్కాపురం : గుంటూరు డివిజన్ పరిధిలోని మార్కాపురం రైల్వే స్టేషన్ శీఘ్రగతిన అభివృద్ధి చేస్తున్నట్లు గుంటూరు డివిజన్ డిఆర్ యుసీసి సభ్యులు ఆర్ కెజె నర్సింహం తెలిపారు. మార్కాపురం రైల్వే స్టేషన్‌ను పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్ఎస్జి-5 నుండి ఎన్ఎస్ జి-4కు అప్ గ్రేడ్ చేయబడిందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు దేశవ్యాప్తంగా భక్తులు మార్కాపురం రైల్వే స్టేషన్ కు చేరుకుంటుండటం దృష్టి లో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగింపు

డిఆర్ యుసీసి సభ్యులుగా పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తున్నట్లు గుంటూరు డివిజనల్ మేనేజర్ అధికార ఉత్తర్వులు వెల్లడించారని తెలిపారు. 30 డిసెంబర్ 2023 నుండి 30జూన్ 2024 వరకు డిఆర్ యుసీసి సభ్యులుగా కొనసాగనున్నట్లు తెలిపారు.

ప్రజాక్షేత్రంలోకి 'జనసేన-తెలుగుదేశం'

- ఉమ్మడి వ్యూహంతో దర్శిలో దూసుకుపోతున్న వెంకట్
- ఇరుపార్టీల నేతలను కలుపుకెళ్లడంలో పరిణతి
- భయంతోనే అధికార వైసీపీ వ్యతిరేక వార్తలు రాయిస్తున్నారని వెంకట్ ఎద్దేవా

విశాలాంధ్ర-దర్శి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దర్శి నియోజకవర్గంలో గరికపాటి వెంకట్ రంగప్రవేశంతో అధికార వైసీపీ హడలెత్తుతోంది. జనసేన నేత వెంకట్‌కు దర్శిలో జానదరణ చూసి ఓర్వలేక అధికార వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారు. ఈ ప్రచారంపై జనసేన నేత గరికపాటి వెంకట్ ధీటుగా స్పందించారు. తాను టీడీపీ నుండి పోటీ చెస్తానని అడిగినట్లు ప్రచారం చేయడం ఈ దుష్ప్రచారంలో భాగమేనన్నారు. మర్యాద పూర్వకంగా మా పొత్తు భాగస్వాములని టీడీపీ నేతలని కలిస్తే ఇలాంటి ప్రచారాలకి దిగడం వైసీపీ ఓటమి భయంతో నేనని వెంకట్ ధ్వజమెత్తారు. సీట్లు పొత్తులు మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ అధిష్టానం మాట్లాడుతుందని తాను మాత్రం దర్శి లోనే ఉంటా దర్శి కోసం పని చేస్తా. పవన్ కళ్యాణ్ వెంట నడుస్తా. ఇది మీ వెంకట్ మాట అని స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకలతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన గరికపాటి ఆ తరువాత సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పందాలుతో తన ఇమేజ్ ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. ఈ కార్యక్రమాలతో గ్రామీణ ఓటర్లను

ఆకట్టుకున్న వెంకట్ మరోవైపు ఆపన్నులకు అత్య వసర సాయంతో అర్బన్ ఓటర్లను మెప్పించారు. ఎన్ఆర్ఐ ట్యాగ్ తో ప్రజల్లో మంచి ఇమేజ్ ఉన్న గరికపాటి అందుకు తగినట్లు గానే ఖర్చుకు ఏమాత్రం వెనుకాడకుండా అత్యంత భారీ స్థాయిలో ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి ఆదరణ చూరగొంటున్నారు. పైగా వెంకట్ అభ్యర్థిత్వంపై ఇటు జనసేన లోనే కాదు అటు టిడిపి లోనూ పూర్తి సానుకూలత కని పిస్తుండటం రాష్ట్రం లోనే దర్శికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ఇక్కడ గరికపాటి వెంకట్ లాగా మరే అభ్యర్థికైనా ముక్త కంఠంతో ఇరు పార్టీలు మద్దతు తెలిపే పరిస్థితి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీంతో సహజంగానే అందరి వాడుగా గరికపాటి వెంకట్ క్రేజ్ అంతకంతకు పెరిగిపోతోంది. వాస్తవానికి రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే టికెట్‌పై జనసేన-టిడిపి నేతలు ముక్తకంఠంతో ఏకీభవించి స్వాగతించిన పరిస్థితి మరే నియోజకవర్గంలో లేదంటే గరికపాటి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే గరికపాటికి ఉన్న ఈ ఛరిష్మాకే ఆయన ప్రత్య ర్థులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. దీనికి తోడు ఇటీవలి కాలంలో గరికపాటి పెద్దఎత్తున నిర్వహి స్తున్న సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆయన ప్రజాదరణను అంతకంతకు పెంచేసు_న్నాయి. ఈ నేపథ్యంలో తన అభ్యర్థిత్వాన్ని ఇటు టిడిపి అటు జనసేన నేతలు ఇద్దరు వ్యతిరే కిస్తున్నారంటూ ఒక ప్రతికలో వచ్చిన వార్తపై గరిక పాటి వెంకట్ స్పందించారు. ఆయనేమంటున్నారో ఆయన మాటల్లోనే..."మన ప్రియతమ నేత రాజకీయాలలో సరికొత్త స్ఫూర్తి ప్రదాత మన నేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడుస్తాను ఆయన సినీ జీవితం నుండి నేడు రాజకీయ జీవితం వరకు ఆయనకు వీరాభిమానిని నేను ఎక్కడో అమెరికాలో డల్లాస్‌లో ఉన్న నాకు రాజకీయాల్లో ఆయన తీసు కురావాలనుకున్న సమూల మార్పులు ఎంతగానో నచ్చాయి అణగారిన వర్గాలకు పవన్ కళ్యాణ్ ఒక ఆయుధం ప్రజల అందరికి సమాన హక్కుల కోసం అవినీతి అక్రమ పాలకులను తరిమి కొట్టేందుకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ముందుకు సాగుతున్నారు. ఆయన స్ఫూర్తితోనే నేను ముందుకు వెళతాను. దర్శి ప్రజల కోసం ఇక్కడి బాగోగుల కోసం ఇక్కడి అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజల అవసరాలు తీర్చేందుకు వెనుకబడిన ఈ దర్శి నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నాను. సమస్యలు గుర్తించాను ఈ క్రమంలోనే మా అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశించారు. దర్శి ప్రాంత ప్రజానీకానికి హామీ ఇస్తున్నాను పవన్ కళ్యాణ్ జనసేన నుండి సీట్ ఇస్తే పోటీ చేస్తాను. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాను. దుష్ప్రచారాలను పట్టించుకోకుండా ప్రజాహిత కార్యక్రమాలని మరింత ముమ్మరం చేయడంపైనే తన దృష్టి నిలుపుతానని దర్శి జన సేన నేత గరికపాటి వెంకట్ మరోసారి స్పష్టం చేశారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

- అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ

విశాలాంధ్ర - రేపల్లె : వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులందరికి పూర్తి స్థాయిలో సొమ్ము చెల్లిస్తామని హామీనిచ్చి మాట తప్పను మడమతిప్ప నని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమతిప్పి మోసం చేశా రని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రేపల్లె ఏరియా కన్వీనర్ గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మన ప్రభుత్వం అధి, కారంలోకి వచ్చిన వెంటనే మీకు రావల్సిన సొమ్మును ఇస్తానని చెప్పి అగ్రిగోల్డ్ బాధితులను మోసం చేశాడని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశా రు.అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న విజయవాడలో నిర్వహించ తలపెట్టిన న్యాయ పోరాట దీక్షలో బాధితులు భారీ సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు కె.వి. సుబ్బారావు, షేక్ మొహిద్దీన్, లక్ష్మీపద్మ, శ్రీనివాస్ గుప్తా, గోపాలకృష్ణ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి దామోదరం సంజీవయ్య

- కలెక్టర్ పి. రంజిత్‌బాషా

విశాలాంధ్ర -బాపట్ల : ఎస్సీ సామాజిక వర్గం నుంచి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. దామోదరం సంజీవ య్య జయంతి కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరి గింది. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సంజీవయ్య చిత్రపటానికి కలెక్టర్ ఘనంగా నివాళు లర్పించారు.కార్మికులు పక్షపాతిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సంజీవయ్య చేసిన కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ,జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా, సహాయ సంక్షేమ అధికారులు సత్యనారాయణ, సైదారెడ్డి, యువ స్వరూప, ఆశాఖ పర్యవేక్షకులు ఏ.శ్రీనివాసరావు,రమణారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

ఎస్పై ఎల్.సంపత్‌కుమార్

విశాలాంధ్ర-దొనకొండ: ఏప్రిల్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్పై ఎల్.సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలోని మల్లంపేట, మంగి నపూడి, అనంతవరం, భూమన పల్లి, ఇండ్లచెరువు, వెంకటాపురం, వద్దిపాడు, సంగాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన బుధవారం సందర్శించి అక్కడి వసతులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల వేళ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రిగ్గింగ్‌కు, గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదని, అలా పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే బైండోవర్ కేసులు నమోదు చేస్తామంటూ హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలపై ఆరా తీసి ప్రజలకు పలు సూచన, సలహాలందించారు. ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

16న భారత్ బంద్ విజయవంతం చేయండి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర-కనిగిరి : కిసాన్ మోర్చా భారత్ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం కనిగిరి దర్శి చెంచయ్య కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లా డుతూ రైతుల సమస్యల మీద పద కొండు నెలల పాటు జరిగిన సుదీర్ఘ పోరాటం తర్వాత మూడు నెలల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రక టించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల గడిచిన రైతులకు ఇచ్చిన హామీలను ఏమీ అమలు చేయలేదన్నారు. గ్రా మీణ బంద్ కార్మిక సమ్మెతో కేంద్రా నికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉం దన్నారు. గ్రామాల్లో ఉండే రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్క రించడంలోనూ కార్మికులు ఇచ్చిన హామీలు అమలు చేయడంలోనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ల క్ష్యం వ్యవహరిస్తుందన్నారు. పంటల సాగుకు ఉపయోగించే యూరియా మీద రూ. 62 వేల కోట్ల సబ్సిడీలను ఎత్తివేసారని వివరించారు. ఉపాధి హామీకి ? 4052 కోట్ల కోత విధించా రని తెలిపారు. దేశవ్యాప్తంగా 50 లక్షల పరిశ్రమలను ప్రైవేటుకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ను బలోపేతం చేస్తూ దేశ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెడుతుం దన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో 1,52,000 మంది రైతులు ఆత్మ హత్య చేసుకున్నారని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు ఏమి అమలు చేయలేదన్నారు. ఈ నెల 16వ తేదీన జరిగే భారత బంధం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జి పి రామారావు, ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, ఖాసిం పీరా, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు ఆలూరి కోటయ్య, అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాము తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం-ఆంధ్రా మహిళా కబడ్డీలో

పాకల జట్టుకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆడుదాం ఆంధ్రారాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాకల మహిళా కబడ్డీ జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు కోచ్ పిల్లి హజరత్తయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్‌లో ఈ నెల 9నుండి 13 పోటీల్లో పాకల మహిళా కబడ్డీ జట్టు సత్తా చాటి రెండవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో విశాఖతో హోరాహోరీగా సాగిన పోరులో ప్రకాశం జట్టు చివరి వరకు పోరాడి ఓడింది. కబడ్డీ జట్టుకు మూడు లక్షల ప్రైజ్ మనీ, ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్‌ను ప్రధానం చేశారు. పాకల మహిళలు సాధించిన ఈ విజయంతో పాకల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కబడ్డీ క్రీడాకారిణిలను ,పాకల వ్యాయామ ఉపా ధ్యాయులు పిల్లి హజరత్తయ్యను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ముగిసిన రోడ్డు భద్రతా మాసోత్సవాలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రోడ్డు భద్రతా మాసోత్సవాలు బుధవారంతో ముగిశాయి. పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి వైవి కె. విజయ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నర్రా శ్రీనివాసరావులు పలు సూచ నలు చేశారు. ఈ సంద ర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా 15 జనవరి 24 నుండి 14 ఫిబ్ర వరి 24 వరకు భద్రత మాసో త్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు రోడ్డు భద్రతా మసోత్సవాలపై, రోడ్డు భద్రత విషయాల్లో పాటించిన నియమ నిబంధనలు అవగాహన కార్య క్రమాలు జరిపామన్నారు. నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్ర తిరోజు రోడ్డు భద్రతపై అవ గాహన కార్యక్రమాల్ని డిపో మేనేజర్ల ఆధ్వర్యంలో జరుగు తున్నాయన్నారు. రేపల్లె ,చీరాల, బాపట్ల, అద్దంకి, డిపో మేనేజర్లు టి.శ్రీనివాసరావు, జె.శ్యామల, డిజె సుందరంలు పర్యవేక్షణ చేశారన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్ర మంలో భాగంగా డ్రైవర్లకు కండక్టర్లకు ప్రయాణికులకు వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డుపై సేఫ్ డ్రైవింగ్ ఎలా చేయాలి, సేఫ్టీగా ఎలా గమ్యస్థానాలు చేరాలి అనే విష యాలపై డ్రైవర్లకు కండక్టర్లకు వివరించామన్నారు. అనంతరం సర్వీసులో చేరిన నాటి నుండి నేటి వరకు ఎలాంటి ప్రమా దాలు చేయకుండా సేఫ్టీ డ్రైవింగ్ చేసిన డ్రైవర్లకు బాపట్ల డిఎస్పి డి వెంకటేశులు చేతుల మీదగా జిల్లాలోని ప్రతి డిపో లో ఉన్న ముగ్గురికి డ్రైవర్స్‌కి కలిపి మొత్తం 15 మంది డ్రైవ ర్లకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిటిఓ సురేష్ బాపట్ల ఎంప్లాయిస్ యూనియన్ సెక్ర టరీ వైయస్ రావు, ప్రెసిడెంట్ చిరంజీవి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.రావు, వైఎస్సార్ ఎంప్లా యిస్ యూనియన్ అసోసి యేషన్ కే శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్రరావు, బాపట్ల ఎన్ఎంయు యూని యన్ జిల్లా సెక్రెటరీ టి శ్రీనివా సరావు, విజయలక్ష్మి, వైఎస్ రావు ,డిపో ప్రెసిడెంట్ జగన్, పాల్గొన్నారు. డీఎస్పీ వెంకటేశు లు, డిటిఓ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోన రమాదేవి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఉన్న షిరిడి సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి బుధవారం ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాదం ప్రా రంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లా డుతూ దైవ కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేయటం సంతోషంగా ఉందని నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుకె.రాజ్యలక్ష్మి, సెక్రెటరీ. ఉప్పాల వీరయ్య, కోశాధికారిడి. గోవిందు, బాలకృష్ణ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

టైలర్స్ భవన నిర్మాణానికి ఆర్మీ విజయ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని ప్యాడిసన్ పేట ప్రక్కన టైలర్స్ అసోసియేషన్‌కు కేటాయించిన స్థలంలో బుధవారం టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతిచే శంకుస్థాపన చేయించారు.ఈ కార్యక్ర మంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కాటి విజయ్(ఆర్మీ విజయ్) పాల్గొన్నారు. అనంతరం ఆర్మీ విజయ్ మాట్లాడుతూ టైలర్స్ ఎంతో కష్టపడి పని చేస్తార ని,బట్టలు వన్నె తెచ్చే విధంగా కుడతారని టైలర్స్ అంటే నాకు చిన్న నుండి ఎంతో గౌరవం అన్నారు. నూతన భవనం కొరకు 50 వేల రూపాయలు విరాళంగా ప్రకటిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు పారిశ్రామికవేత్త కాటి విజయ్‌ను దుశాల్వాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.